విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 14, మార్చి 2024 — 8 పేజీలు

జగన్ పాలనలో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

డిప్యూటీ సీఎం అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గతంలో ఎప్పుడూ జరగనంత అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం మున్సి పల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక చిన్నచౌకు పాత బైపాస్ రోడ్డు వద్ద బీటీ రోడ్డు, కల్వర్టులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబుల చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఏ నాయకుడు చేయలేని విధంగా రాష్ట్ర

-3లో

సార్వత్రిక ఎన్నికలకు

సన్నద్ధం కావాలి

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - మైదుకూరు : రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. బుధవారం చాపాడు సమీపంలోని సి.బి.ఐ.టి కాలేజి కాన్ఫరెన్స్ హాల్ లో మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో రెండో దశ వర్క్ షాప్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్రిటికల్ క్లిష్టతర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేశులు, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా ఎస్పీ మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వల్నరబుల్ గ్రామాలుగా గుర్తించిన చాపాడు మండలం లోని నక్కల దిన్నె, కుచ్చుపాప, మైదుకూరు పట్టణంలోని మూల బాట వీధి ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా

-2లో

కేంద్ర ప్రభుత్వ పథకాలను..

సద్వినియోగం చేసుకోవాలి

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ పీఎం- సూరజ్ జాతీయ పోర్టల్ లాంచ్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 510 జిల్లాలకు చెందిన వివిధ పథకాల లబ్ధిదారులతో దూరదర్శన్ లో వర్చువల్ విధానంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ కార్పొరేషన్ ఈడి జయసింహ, యు బి ఐ రీజనల్ మేనేజర్ భాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఏ రంగంలో అయితే రుణాలు పొందారో తీసుకున్న రుణాలను వాటికి మాత్రమే ఖర్చు చేసి వచ్చిన ఆదాయంతో తిరిగి రుణాలు చెల్లించాలని జెసి సూచించారు. రుణాలు తిరిగి బ్యాంకులకు చెల్లించడం వల్ల లబ్ధిదారులకు మళ్ళీ రుణం తీసుకునే అవకాశం కల్పిస్తారన్నారు. అన్నమయ్య జిల్లాలో 1270 మంది లబ్ధిదారులకు సంబంధించి సబ్సిడీ రుణాలు 15.40 కోట్ల కు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో రుణాలు పొందిన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

చీటీ నిర్వాహకులపై కేసు నమోదు

బాధితులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి: డిఎస్పి ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి : పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త అయిన ఎయిర్టెల్ సుధాకర్ రెడ్డి రెడ్డి పట్టణంలో ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, చిట్టీలు వేశారు. దాదాపు గత 20సంవత్సరాలుగా చిట్టీలు వేస్తున్నారు.. అయితే గత 6నెలలుగా చిట్టీలు కట్టిన వారికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం తో బాధితులు అందరు కలిసి మదనపల్లి డి.ఎస్.పి కలిసి పిర్యాదు ఇవ్వడం తో వారిని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కంప్లైట్ ఇవ్వమని తెలుపగా బాధితులు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కంప్లైట్ ఇవ్వడం జరిగింది.. అయితే చిట్టీల నిర్వాహకుడు అయిన ఎయిర్టెల్ సుధాకర్ రెడ్డి గ్రాండ్ హోటల్ అధినేత సుధాకర్ రెడ్డి పరారీలో ఉన్నాడని బాధితులు తెలిపారు.. నేడు మదనపల్లి 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ యువరాజు కేసు నమోదు చేయడం తో చిట్టీలు వేసిన వారికీ రావలిసిన మొత్తం దాదాపు 10కోట్ల రూపాయలు వరకు ఉండవచ్చు అని సమాచారం... ఈ కేసులో ఏ వన్ గా సుధాకర్ రెడ్డి వి ఎస్ ఆర్ గార్డెన్ హోటల్ ఓనర్ ఏ2 గా కృష్ణారెడ్డి. ఏ 3. మరియు భాష పై కేసు నమోదు చేసి నట్లు డిఎస్పి తెలిపారు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

ఏపియన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి

విశాలాంధ్ర -కడప : వైస్సార్ కడప జిల్లాలో జడ్ పి సమావేశం హాల్ నందు నూతనంగా ఎన్నికైన ఏ పి యన్ జిజివో రాష్ట్ర అధ్యక్షులు కె. వి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు ఆత్మీయ సన్మానకార్యక్రమం జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రవికుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఇరిగేషన్ కాంపౌండ్ నుండీ కోటి రెడ్డి సర్కిల్, సంధ్య సర్కిల్ మీదుగా జడ్పీ హల్ వరకు పూల వర్షాలు కురిపిస్తూ కోలాటల మధ్య ర్యాలీ జరిగింది. జిల్లా అధ్యక్షులు కె. వి శివారెడ్డి 1985 నుండీ ఏపీఎన్జీవో ఉపాధ్యక్షులు గా సంఘము లో చేరి కడప జిల్లా కోశాధికారి గా సెక్రటరీ, 12 సంవత్సరాలు కడప అధ్యక్షులు గా పోరాట యోడిదిగా అనేక ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తూ కడప ప్రతి ఉద్యోగికి ఆత్మీయ బంధువు గా ఉంటూ మంచి పేరు సంపాదించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మూడు సంవత్సరాలు పనిచేసి , రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా లు మద్దతు తో ఏకగ్రీవంగా 29/2/2024 రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైయారు ఏ పి జె ఏ సి చైర్మన్ గా ఎన్నుకొన్నారు .లక్షలాది మంది ఉద్యోగుల డిమాండ్స్ సాధన కోసం కృషి చేస్తాడనే నమ్మకం అందరికి ఉందన్నారు. సీహెచ్ పురుషోతం నాయుడు ప్రధాన కార్యాదర్శి గా సమర్ధ వంతమైన నాయకుడు.ముఖ్య అతిధులు గా ప్రభుత్వ సలహా దారులు యన్ చంద్ర శేఖర్ రెడ్డి,జడ్ పి చైర్మన్ అకేపాటి అమరనాథ రెడ్డి,పాలొగొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండీ మనకు రావలసిన అన్ని డిమాండ్స్ త్వరగా పరిష్కరిస్తమన్నారు, 12 పి ఆర్ సి, పెండింగ్ డి ఏ లు, జీపీఎఫ్,ఏపీజీఎల్ఐ పెండింగ్ బిల్లులు,పెన్షనర్స్ సమస్యలు, సరండర్ లీవ్,ఉపాధ్యాయల సమస్యలు, వైద్య ఆరోగ్య

-7లో

ప్రజ్ఞా వికాస్ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-చెన్నూరు : మండలంలోని టెన్త్ క్లాస్ ప్రజ్ఞా వికాస్ విజేతలకు బహుమ తులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు భారత విద్యార్థి సంఘం (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాస్ పరీక్షను నిర్వహించడం జరిగింది,అందులో భాగంగా మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.మొదటి బహుమతి ఆర్ఆర్ స్కూల్ నుంచి జగన్నాథ్ రెడ్డి, రెండవ బహుమతి గర్ల్స్ హై స్కూల్ నుంచి ప్రత్యూష, మూడో బహుమతి రాజరాజేశ్వరి స్కూల్ నుంచి మహిలత లకు,బహు మతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. టెన్త్ క్లాస్ పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు మంచి మార్కు సాధించాలని, అదేవిధంగా పై చదువులకు వెళ్తున్న విద్యార్థులకు ముందుగా అభినందనలు తెలియజేసుకుంటూ, రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటుందని వారు చదువులో ప్రోత్సహిస్తూ వారికి ఎలాంటి సమస్య ఉన్న ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం : సుజాత రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ మహిళా అధ్యక్షురాలుగా తన నియామ నికి సహకరించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతీయా కుమారికి కృతజ్ఞతలు తెలిపారు.. పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నాయకత్వంలో మహిళలు, బడుగు, బలహీన వర్గాలు, నిరుద్యోగులు, కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు షర్మిలమ్మ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన అంత మొందించి కౌరవసభ గౌరవ సభ గా మారాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరా రు. మైదుకూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు చేశానని చెప్పారు. తనకు అవకాశం ఇస్తే ఘన విజయం సాధించి షర్మిలమ్మకు మైదుకూరు సీటును కానుకగా ఇస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంతోషమ్మ, సోనాలి, వెంకటరమణారెడ్డి, అలీ పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో మార్కులు ఒక్కటే ప్రామాణికం కాదు

విశాలాంధ్ర-వేంపల్లె: విద్యార్థి జీవితంలో మార్కులు ఒకటే ప్రామాణికం కాదని సంపా దించుకున్న జ్ఞానం ద్వారా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని వేంపల్లి మండల విద్యాశాఖ అధికారి-1 జాఫర్ సాదిక్ గారు అన్నారు. ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పిల్లలకు దిశా నిర్దేశం చేశారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఏర్పరుచుకుని అందుకు అనుగుణంగా శ్రమించి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విశ్రాంత విద్యాశాఖ అధికారి బండి వీరారెడ్డి ఎంతోమంది పేద విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కరస్పాం డెంట్ రమణారెడ్డి అందిస్తున్న సేవలను కొనియా డారు. విద్యార్థులు జిల్లాలో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. మండలవిద్యాశాఖ అధికారి-2స్టాలిన్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ అతి ముఖ్యమైన అంశము అని క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోవచ్చన్నారు. కరస్పాండెంట్ బివిస్ రమణారెడ్డి మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం ఏదైనా చదువు కోవడం ద్వారానే విద్యార్థులు తమ జీవిత గమనాన్ని మార్చుకోగలు గుతారని ఉద్బోధించారు. ఈ సమావేశంలో పాఠశాల వ్యవస్థాపకులు గుజ్జుల కృష్ణారెడ్డి పాల్గొని 10వ తరగతి పరీక్షలు రాసే క్రమంలో విద్యార్థులు పాటించాల్సిన మెలకువలను తెలియజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నాటకానికొక నవ్య దిశను నిర్దేశించిన కోలాచలం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : చారిత్రక నాటక రచనలతో తెలుగు నాటకాని కొక నవ్య దశను నిర్దేశిం చిన మహనీయులు కోలాచలం శ్రీనివాస రావు గారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కోలాచలం వారి171 వ జయంతిని పురస్కరించు కొని కడప రాజీవ్ కల్చరల్ క్లబ్లో ఆయన జయం తిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర చారిత్రక నాటక పితామహులు గా ప్రసిద్ధులైన కోలాచలం శ్రీనివాసరావు తెలుగు నేలలో తొలి శాశ్వత ప్రదర్శన శాలను నిర్మించిన రంగస్థల నిర్మాత, నిర్వాహకులు అన్నారు. వీరు దాదాపుగా 30 నాటకాలు రచించారని, ప్రతి నాట కం ప్రజాదరణ పొందిందని, కొన్ని నాటకాలు ఆయనకు గొప్ప కీర్తిని సం పాదించి పెట్టాయని, తెలుగు నాటక రంగానికి కోలాచలం వారు చేసిన సేవ ప్రాతస్మ రణీయ మని అన్నారు. కోలాచలం వారు రచించిన రామరాజు చరిత్ర నాటకంలో పఠాన్ పాత్ర ద్వారానే బళ్లారి రాఘవకు గొప్ప కీర్తి ప్రతిష్టలు లభించాయన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి మాట్లాడుతూ కోలాచలం వారు తమ నాటకాలన్నీ సంఘసంస్కరణ దృష్టితో రాశారని, ఆయన చారిత్రక నాటకాలు ఆనాటి స్వాతంత్రోద్య మానికి ఎంతో స్ఫూర్తినిచ్చా యని అన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ రంగస్థల నటుడు ప్రకాశంను వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమ ములో గంగయ్య, బాల ఓబయ్య,ఓబులేసు మొదలైన ప్రసిద్ధ రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి : ఈఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికలకు కేటాయించిన సిబ్బంది ఎన్నికల నిర్వహణపై పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని ఎలక్ట్రోల రిజిస్ట్రేషన్ అధికారి బి లీలారాణి, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ ఆర్ శివరాముడు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాల మేరకు బుధవారం తహశీల్దార్ కార్యాలయం పైన సమావేశ హాలులో నామినేషన్ల ప్రక్రియ వి ఎస్ టి, వివిటి, ఎఫ్ ఎస్ టి, ఎస్ఎస్ టి, ఎలక్షన్ వ్యయం, ఎంసిసి, పోస్టల్ బ్యాలెట్, అకౌంట్స్ ఫిర్యాదులు రిపోర్ట్స్ రవాణా పోలింగ్ మేనేజ్మెంట్ టీమ్స్ అధికారులు ఎలక్షన్ లో నిర్వహించవలసిన బాధ్యతలపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాల ప్రకారం పోలింగ్ విధుల నిర్వహణకు సిబ్బంది ని సమకూర్చు కోవడంతో పాటు గైర్హాజరు కాకుండా రిజర్వు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. పోలింగ్ సిబ్బంది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ వీడియో వ్యూవింగ్ తదితర అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా ఉండేటట్లు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల్లో ఏ చిన్న తప్పును ఉపేక్షించరా దన్నారు. ఎన్నికల అధికారులు ఈ ఎన్నికలలో కీలకపాత్ర పోషించ బోతున్నారన్నారు. ఎంసిసి, ఎస్ ఎస్ టి, ఎఫ్ఎస్ టి, వివిఎస్ టి, వివిటి, అకౌంట్స్ టీమ్స్, డిప్యూటీ తహశీ ల్దార్ డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు ఎ.సిద్దేశ్వరరావు, అధికారులు తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెత్తందారుల గుప్పిట్లో వేంపల్లి పంచాయతీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పెత్తందా రుల గుప్పిట్లోకి వెళ్లిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ఆరోపిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ప్రభుత్వ ఉద్యోగు లు కీలు బొమ్మలుగా మారారన్నారు. పంచాయతీలో రెగ్యులర్ బిల్ కలెక్టర్లు ఉన్నా తాత్కాలిక సిబ్బందితో ఇంటి పన్నులు వసూలు చేయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇంటి పన్నులు వేయాలన్నా, కొళాయి కనెక్షన్ తీసుకోవాలంటే వారు ఎంత చెబితే అంత ఇవ్వాల్సిందేనని అన్నారు. కేవలం ముగ్గురు వ్యక్తులు మొత్తం వ్యవహారాన్ని చూస్తున్నా రని అన్నారు. గతంలో అవినీతి ఆరోపణలపై బదిలీ అయిన రికార్డ్ అసిస్టెంట్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా తిరిగి ఆయనను వేంపల్లి కి బదిలీ చేయడంలో ఉన్న ఆంతర్యమేమిటో పంచయితీ అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వేంపల్లి గ్రామ పంచాయతీలో జరిగే అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని అధికారులను డిమాండ్ చేశారు. పట్టణంలో రోడ్ల విస్తరణ జరుగుతుందనే నెపంతో ప్రధాన రోడ్లపై దుమ్ము కూడా శుభ్రం చేసిన పాపాన పోలేదని చెప్పారు. పంచాయితీ కి వచ్చే ఆదాయం ఎంత ఖర్చు ఎంత అవుతుందో చెప్పే వారే లేరని చెప్పారు. పట్టణంలో ఓ పక్క ఆవులు,కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందిగా ఉంటే వాటిని వేరే చోటికి తరలించాలి అనిచెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇదేనా గాంధీజీ కలలు కన్న రామ రాజ్యం, గ్రామ స్వరాజ్యం అని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ ల వేంపల్లి మారిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు జోక్యం చేసుకుని పంచాయతీ లోని సమస్యలపై , అక్రమాలపై దృష్టి సారించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుస్మా, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు దొంతు సుమన్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ రెడ్డి, గంగయ్య, మహేష్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ



విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం నగరిగుట్ట సచివా లయ పరిధిలోని మంజుల యువరాజ్ అనే వ్యక్తి అనారోగ్య కారణంగా మరణించాడు. వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా బుధవారం అంతిమ సంస్కారాల కింద యువరాజ్ భార్య మంజు లాదేవికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. మిగిలిన మొత్తాన్ని నామినీ ఖాతాకు చెల్లిస్తామని సచివాల య ఉద్యోగులు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ , రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జెపిసి కన్వీనర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు రజియా లక్ష్మీ ప్రసన్న, పార్నపల్లి కిషోర్, సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ శరత్ బాబు, వాలంటీర్ లు రాధ, పాల్గొన్నారు.

పౌరసత్వ సవరణ బిల్లును రద్దు చేయాలి

విశాలాంధ్ర-చెన్నూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న పౌరసత్వ సవరణ చట్టం బిల్లును వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ కమలాపు రం నియోజకవర్గ ఇంచార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి డిమాం డ్ చేశారు. బుధవారం ఆయన చెన్నూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికలలో లబ్ధి పొందేందుకే పౌరసత్వ సవరణ చట్టం బిల్లును హడావుడి గా అమలు చేసేందుకు సిద్ధమవుతుం దన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం సిఏఏ బిల్లు తీసుకొచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసత్వ సవరణ బిల్లు కుల మతాల లో చిచ్చు పెట్టడమేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని ఆయన ఆశాభావం చేశారు.

చీనీచెట్లను కాపాడాలి : ఓ రైతు ఆవేదన

విశాలాంధ్ర-తొండూరు: చీనీ చెట్లను కాపాడాలని ఓ రైతు ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని కృష్ణంగారిపల్లెకు చెందిన చీనీ రైతు రమణారెడ్డి తన పొలంలో తెగుళ్ల తాకిడికి ఎండుతున్న చీనీ చెట్లను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం నుంచి చీనీ చెట్లను కంటికి రెప్పలా కాపాడుకున్నా మన్నారు. వేలాది రూపాయలు వెచ్చించి చెట్లను బతికించుకున్నామన్నారు. అన్ని వ్యయ ప్రయాసాలకు ఓర్చిన తర్వాత దిగుబడి చేతికందే దశలో తెగుళ్లు సోకి నిట్ట నిలువునా చీనీ చెట్లు ఎండుతున్నాయన్నారు. తెగుళ్ల నివారణకు అనేక విధాలుగా సస్య రక్షణ చర్యలు చేపట్టినా తెగుళ్లు అదుపులోకి రాలేదని ఆయన వాపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తనకున్న ఐదెకరాల పొలంలోని చీనీచెట్లు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎండిన చీనీచెట్లను పరిశీలించి తదుపరి సాగుకు ప్రత్యామ్నాయ వసతులు కల్పించాల ని, ఎండిన చీనీచెట్లకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాలని రైతు రమణారెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

..సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి) జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయ పడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుం దని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపు లు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్పీ టి. వెంకటేశులు, మైదుకూరు రూరల్ సి.ఐ శ్రీనాథ్ రెడ్డి, మైదుకూరు సి.ఐ మస్తాన్ తదితరులు ఉన్నారు.

అందరికీ అందుబాటులో కీర్తి ఎంటర్‌ప్రైజెస్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరం అభివృద్ధిలో భాగంగా కడప నగరంలో కొత్త కొత్త బిల్డింగులు వెలుస్తున్నాయని వినియోగదారుల అభిరుచుల మేరకు అన్ని విధాల ఇంటీరియల్ డిజైన్ తో కడప నగర ప్రజల మన్ననలు పొందాలని ప్రముఖ వైద్య నిపుణులు వారణాసి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని ఐటిఐ సమీపంలో శివకుమార్ మల్లికార్జున నూతనంగా ఏర్పాటుచేసిన కీర్తి ఎంటర్‌ప్రైజెస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కీర్తి ఎంటర్‌ప్రైజెస్ ఎండి శివకుమార్ మాట్లాడుతూ. నగర ప్రజల అభిరుచుల మేరకు అన్ని విధాల ఇంటీరియల్ డిజైన్ అందుబాటులో ఉందన్నారు. అంతే కాకుండా నూతనంగా కడుతున్న గృహ యజమానులకు వారి అభిరుచుల మేరకు మా వద్ద అన్ని రకాల లాకులు, ప్లైవుడ్, డోర్లు కొత్త మోడల్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా నూతనంగా ఏర్పాటు చేయాలనుకున్న వారికి వారి అభిరుచుల మేరకు శ్రీ డి ప్లాన్ ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. కన్ సెక్షన్ ప్రొప్రైటర్ మల్లికార్జున స్థానికులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని చక్రాయపేట మండల వైసీపీ ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. చక్రాయపేట మండలంలో వెంకటేశ్వర రాచరాయ కళ్యాణ మండపంలో వైయస్సార్ చేయూత నాలుగో విడత నిధులు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన చక్రాయిపేట మండలం వైయస్సార్సీపి మండల కన్వీనర్ కొండారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మహిళా పక్షపాతిగా మహిళా సాధికారకు పెద్దపీట వేశారన్నారు. మహిళలకు ఆర్థికంగా చేయూత ఇస్తూ మహిళల బ్యాంక్ ఖాతాలో నేరుగా నిధులు జమ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు..రాబోయే ఎన్నికలలో జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకొని మన ప్రాంత అభివృద్ధికి అందరం సహకరిద్దామని మహిళలకు పిలుపునిచ్చారు. కొండా రెడ్డి చేతుల మీదుగా వై యస్ ఆర్ చేయూత లబ్ధిదారులకు మెగా చెక్ అందజేశారు. వైఎస్సార్ చేయూత మహిళా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనే యులు, చక్రాయపేట మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ సర్పంచు లు, ఎంపీటీసీ సభ్యులు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు వైయస్సార్ చేయూత లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని స్థానిక లింగాపురం వద్ద శ్రీ పాద వల్లభ అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీ రాణి, రాజారాం రెడ్డిలు ప్రారంభించారు. రోజు రోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులకు, నిరాశ్రయులకు, ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన శ్రీ పాద వల్లభ అక్షయ సేవాసమితి వారికి కృతజ్ఞతలు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు.

.. పరుగులు పెడుతోన్న అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రస్తుతం చిన్నచౌకు మద్రాస్ రోడ్డు పాత బై పాస్ రోడ్డు నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పుష్పగిరి స్కూల్ మీదుగా మాచుపల్లి రోడ్డుకు ఇంటర్ కనెక్షన్ రోడ్డును ఎన్క్యాప్, మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.1.30 కోట్ల అంచనా వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ లక్ష్మణ రెడ్డి, బండి ప్రసాద్ ,బాలక్రిష్ణారెడ్డి, ఇప్పర్ల నాగేంద్ర, రాజా ,డి. ఈ. కరిముల్లా , కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల మేధాశక్తికి పదవ తరగతి మొదటి మెట్టు

వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్

విశాలాంధ్ర-బద్వేలు : విద్యార్థులు ఆత్మవిశ్వాసం తోనే అద్భుత ఫలితాలు సాధించగల రని చిన్నకేశం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.ఉమాకాంత్ పేర్కొ న్నారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఉమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే అద్భుత ఫలితాలు సాధ్యమని, ప్రణాళికతోనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా చదవాలన్నారు. విద్యార్థుల మేధాశక్తికి పదవ తరగతి తొలి మెట్టు అని పేర్కొన్నారు, దేశ భవిష్యత్తు విద్యార్థుల పైనే ఉందని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇప్పటి నుండే కష్టపడి చదవాల న్నారు. విద్యతోపాటు ప్రతివిద్యార్థికి క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమ న్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల ను సాధించి పాఠశాలకు, ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. చిన్నకేశం పల్లె ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిం దన్నారు. ఆ స్థానాన్ని అలాగే కొనసాగించాలని విద్యార్థులను కోరారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాదన విజయకుమార్, విద్యా కమిటీ చైర్మన్ కె.గోపమ్మ, ఉపాధ్యాయులు ఆర్.వెంకట సుబ్బయ్య, టి.పెంచల య్య, టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, వై.రామ్మోహన్, ఎస్.గౌస్ బాషా, కె.గంగయ్య, ఎన్.సురేష్ రవి కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర- సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం బ్రాహ్మణ వీధి లో ఉన్న శ్రీ సాయి హై స్కూల్లో హెచ్ఎం రేవతి దేవి అధ్యక్షతన బుధవారం 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినీలు ఉత్తీర్ణత అయ్యే విధంగా ఉపాధ్యా యులు చేసిన కృషి మరువలేనిది అని మండలంలో శ్రీ సాయి హై స్కూల్ అంటే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది అని, గత 15 సంవత్సరాలుగా ఇక్కడ చదివిన పిల్లలు ఉన్నత స్థానాలలో ఉన్నారని, అలాగే మీరు కూడా ఇంతవరకు బాగా కష్టపడి చదివారు అదేవిధంగా పబ్లిక్ ఎగ్జామ్స్ లో కూడా అలాగే రాసి మండలంలో మొదటి స్థానాన్ని మన స్కూల్ కి తీసుకురావలసిందిగా వారు విద్యార్థులను కోరారు .జరగబోయే ఎగ్జామ్స్ లో పట్టుదలగా చదివి మంచి మార్కులతో అందరూ ఉత్తీర్ణులు కావాలని తెలియజేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత తీసుకొని ఆయిల్ ఫుడ్ లాంటి తినుబండరాలు తినకుండా లైట్ ఫుడ్స్ తీసుకొని ఆరోగ్యకరంగా ఎగ్జామ్స్ రాయాలని స్కూల్ కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్యగారు విద్యార్థులను కోరారు. పదవ తరగతి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య మరియు హెచ్ఎం రేవతిదేవి ఇరువురి చేతులమీదుగా మెమెంటో, బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకదశ

విశాలాంధ్ర-లింగాల: ప్రతి విద్యార్థికి పదో తరగతి కీలకదశ అని ప్రధానోపాధ్యాయుడు సాతుపాటి ప్రసాద్ అన్నారు. లింగాల జెడ్పీ ఉన్నత పాఠ శాలలో బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉన్నత చదువులకు వెళ్లాలంటే పదోతరగతిలో వచ్చిన మార్కులే కీలకమన్నారు. ఆ దిశగా ఆశించిన ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల పూర్వ విద్యార్థి, వైయస్సార్సీపి జిల్లా పార్లమెంటరీ పార్టీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయంతో 55 మంది విద్యార్థులకు పరీక్షాసామాగ్రిని పంపిణీ చేశారు. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల నుండి లింగాల మండలంలో కనీసం ఒకరైనా సివిల్స్ సాధించి ఐఏఎస్ అధికారి కావాలనే తన కలను నెరవేర్చాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఎస్.ప్రసాద్, దివ్యాంగుల విద్యా సహాయకులు రఘునాథ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి సిద్దప్ప, ఉపాధ్యా యులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి ,నీలిమ, రెహానా బేగం,రాజేశ్వరి,వెంకటేశ్వరి, బాబయ్య ,షరీఫ్, సీఆర్పీ జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారి హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్య క్షేత్రమైన వీరబ్రహ్మేం ద్ర స్వాముల వారి ఆలయం నందు భక్తులు సమర్పించుకున్న కానుకలు ద్వారా నాలుగు హుండీలను రెండు నెలలకు గాను లెక్కిం చగా 18లక్షల 94వేల 584 రూపాయలు, రెండు నెలలు మూడు హుండీలు తాత్కాలికంగా హుండి, శివరాత్రి హుండీ ఒకటి, వెండి 4.95గ్రాములు, బం గారు 9గ్రాములు లెక్కిం చగా వచ్చిన ఆదాయం అని దేవస్థానం మేనేజర్ తెలిపారు. బుధవారం కర్నూలు దేవదాయ శాఖ ఆఫీస్ డిసి తిరుమల రెడ్డి, జిల్లా దేవదా య శాఖ అసిస్టెంట్ కమీషనర్, దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజి భక్తుల మధ్య హుండీలను లెక్కించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో వెంకటాద్రి స్వామి, గోవిందస్వామి, మారుతీ మహా లక్ష్మి, భద్రయ్య, దత్తాత్రేయ, బ్యాంకు సిబ్బందితో పాటు చెన్నూరుకు చెందిన స్వామి భక్తులు 30మంది పాల్గొన్నారు.

11వ బెటాలియన్‌లో కవయిత్రి మొల్ల జయంతి వేడుక

విశాలాంధ్ర-సిద్దవటం : కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా బెటాలియన్లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11 వ బెటాలియన్ కమాండెంట్ పి. రవి శంకర్ హాజరయినారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలాన్ని అందరు ముగ్దులు అయ్యేలా చేసిన కవయిత్రి మొల్ల ఆమె రాసిన రామాయణము మొల్ల రామాయణముగా ఎంతో ప్రసిద్ధి చెందినది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రి కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ పి రవి శంకర్, అడిషనల్ కమాండెంట్ డి నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ వి జయ ప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రతి గ్రామ పంచాయతీ నుండి గ్రామాల వారీగా గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా గ్రామాల నుండి పరిపాలన కొనసాగించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం కావాలనే లక్ష్యంతోనే సచివాలయం సిబ్బంది ద్వారా ప్రజలకు సేవ చేయాలనే సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ సెంటర్లో ఒక్కు సచివాలయానికి కోటి రూపాయలతో ఈ పనులు ప్రారంభించడం జరిగిందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలుగురాళ్లపల్లెలో ఎస్సీ కాలనీలో సీఎస్ఐ చర్చి కాంపౌండ్ వాల్లను రూ.10లక్షలతో ఎమ్మెల్యే భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. గొడ్లవీడులో రైతుభరోసా కేంద్రం, ఎన్ఆర్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ బసిరెడ్డి చెన్న కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రామ గోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారా యణరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్, కన్వీనర్ రాజా నాయుడు, మన్యం శంకర్ రెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకర పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, సర్పంచులు చిన్న ఓబులరెడ్డి, లక్ష్మిదేవి, అనంతరెడ్డి, శీలం రామగురివిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మనోహర్ ఆచారి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రాయపురెడ్డి నరసింహారెడ్డి, వైకాపా మండల కన్వీనర్లు సిద్దారెడ్డి, రమణా రెడ్డి, జోగయ్య, బండి సుబ్బరాజా, సోమయ్య, పంచాయతీరాజ్ శాఖ మల్లేశ్వర్ రెడ్డి, మండలాభివృద్ధి అధికారి శివమల్లేశ్వరప్ప, సచివాలయం సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊపందుకున్న వైసిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పట్టణ పరిధిలోని పలు వార్డులలో బుధవారం వైసిపి నాయకులు, కౌన్సిలర్లు ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు, రాబోవు ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా వైయస్ జగన్, కడప ఎంపీ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డిలను మళ్లీ గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. అలాగే ఈ ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

22వ వార్డులో: పులివెందుల పట్టణ పరిధిలోని 22వ వార్డులో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్‌రెడ్డి సూచనలు, సలహా మేరకు కౌన్సిలర్ లక్ష్మిభార్గవి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరిగుట్టలో: పులివెందుల పట్టణం నగరగుట్ట సచివాలయ పరిధిలో బుధవారం 26వ వార్డు

కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల జగన్ పాలనలో అమలు చేసిన అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జగన్ అమలు చేసిన పథకాలు విజయవంతంకావడంతో మరోసారి ఇవే సంక్షేమ పథకాలు కొనసాగడానికి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2,30 వార్డుల్లో: పులివెందుల పట్టణ పరిధిలోని 2 అలాగే 30వ వార్డు పరిధిలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డు కౌన్సిలర్లు మిట్టా గంగాలక్ష్మి, జెసిఎస్ ఇన్‌చార్జి పార్లపల్లె కిశోర్ ఆధ్వర్యంలో గడప గడపకు వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని మరోమారు గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు నిరంజన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, మాధవ్, బాషా పాల్గొన్నారు.

ఘనంగా ల్యాబ్ టెక్నీషియన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి ఆవరణలో ల్యాబ్ టెక్నీషియన్స్ దినోత్సవం పులివెందుల ప్రాంత ప్రభుత్వ, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ బుధవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ల్యాబ్ టెక్నీషియన్స్ రాష్ట్ర అధ్యక్షులు హేమ శిఖరాల రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్ యొక్క పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. ఆ ప్రాముఖ్యత విలువ తీసుకు రావడానికి ల్యాబ్ టెక్నీషియన్‌లు ఐక్యత చాటాలన్నారు. వైయస్ఆర్ ఏపీకాస్ రక్తనిధి రక్తనిల్వ కేంద్రాల ఉద్యోగుల ఐక్య పోరాట సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు ప్రభుత్వం గుర్తించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అలాగే కొన్ని వృత్తి సంఘాలకు నిధులు ఏర్పాటు చేసినట్లుగానే ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ లకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి, వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి భార్య మోనికా రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాయపల్లెలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాల కరపత్రాలను ఆమె పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా, ప్రవీణ్‌కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో పట్టణంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మం డల కన్వీనర్ బోదెల బాబుల్ రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బండి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్యతో పాటు పెద్దఎత్తున టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

వైవియు సాంస్కృతిక సమన్వయకర్తగా ఆచార్య విజయభారతి

విశాలాంధ్ర - కడప వైవీయూ : సామాజిక, సాంస్కృతిక మరియు సహ-పాఠ్య కార్యక్రమాల సెల్ నూతన కమిటీని ఏర్పాటు చేస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. సెల్ సమన్వయకర్తగా వాణిజ్య శాస్త్ర శాఖ ఆచార్యులు జి.విజయభారతి నియమిస్తూ ఉత్తర్వుల పత్రాలను వీసీ తన చాంబర్లో అందజేశారు. సభ్యులుగా జెనెటిక్ సెంటర్ జీనో మిక్స్ సహ ఆచార్యులు డాక్టర్ ఏ.ముని కుమారి, జంతు శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఎస్పీ వెంకటరమణ, ఫైన్ ఆర్ట్స్ విభాగం సహ ఆచార్యులు డాక్టర్ కే మృత్యుంజయరావు, ఎకనామిక్స్ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎన్.గణేష్ నాయకులను నియమిం చారు. ఇదివరకు సెల్ సమన్వయకర్తగా పనిచేస్తున్న ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి, సభ్యులుగా పని చేస్తున్న ఆచార్య ఎం.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ ఎల్.మాధవి, డాక్టర్ వి.వారిజ, డాక్టర్ కే.రామసుబ్బారెడ్డిల పదవీకాలం పూర్తి కావడంతో విధుల నుంచి తప్పుకున్నారు. ఈ కార్యక్రమం లో వైవియు రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

35వ వార్డులో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 35వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలతో పాటు వైకాపా నాయకులు పెద్దఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లుకు కౌన్సిలర్ పిట్టా బాలాజి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మతో పాటు వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ వార్డులో తనకు అపూర్వ ఆదరణ లభించిందని, వైకాపా ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని వైకాపాను ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయని అన్నారు. ఈ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేశామని,

ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో, ప్రజలకు ఏ కష్టం వచ్చిన కౌన్సిలర్ పిట్టా బాలాజి ముందున్నారని అభినందిం చారు. తనకు మరొక్కసారి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఎంపిగా అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా 24కోట్లు మహిళల ఖాతాలో నేరుగా జమచేయడం జరిగిందని, పురపాలక సంఘం నిధుల ద్వారా రూ.1కోటి 20లక్షలతో కాలువలు, రోడ్లు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డితో పాటు కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

కోటు గుర్తుకు ఓటేద్దాం.. జేబీపీ ని బలపరుద్దాం

విశాలాంధ్ర - వీరబల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ రావ్ భారత్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం కోటు గుర్తు కేటాయించడం సంతోషదాయ కమని రాజంపేట జేబీపీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వికెఆర్‌ఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నా రు. ఆయన మాట్లాడు తూ అంబేద్కర్, పూలే బావజా లంతో నడుస్తున్న జేబీపీ వ్యవస్థాపకుడు జడా శ్రావణ్ కుమార్ నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్లో పార్టీని బలపర్చడానికి శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. గత ఇరవై ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరం తరం పోరాడుతూ, రాజంపేట నియోజ వర్గంలోని అన్ని మండలాల్లోని ప్రజలతో మంచి పరిచయాలు ఉన్నాయన్నారు. స్థానిక యువకున్ని, విద్యా వంతుడైన నన్ను నియోజకవర్గ ప్రజలు ఆదరించి కోటు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు.

రజనీమూర్తికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 16 సంవత్సరాల క్రితం శ్రీమతి. రజనీ మూర్తి ఖతార్ లో ఫ్రెంచ్ టీచర్ గా పనిచేశారు. రజనీ గారి భర్త బాలకృష్ణ మూర్తి విశ్వనాథం జీసీసీ (గల్ఫ్) ఖతార్, కువైట్, దుబాయ్, ఒమాన్ దేశాలకు జనరల్ ఎలక్ట్రానిక్ (జి ఈ) కంపెనీ లో రీజినల్ జనరల్ మేనేజర్ గా పని చేస్తున్నారు. ఇటీవలే రజనీ ఉద్యోగం మానేసి, తన భర్త సహకారంతో సామాజిక సేవలో నిమగ్నం అయ్యారు. ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ కో ఆర్డినేటర్ గా, సామాజిక సేవకు రాలిగా ఖతార్ లో తెలుగువారికి అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నా రు. రజనీ మూర్తి ఇండియన్ కమ్యూనిటీ బెనవలెంట్ ఫోరమ్ లో వరుసగా 4 సంవత్సరాలు పనిచేశారు. (నిరు పేద మహిళలకు రాయబార కార్యాలయంలోకి ప్రవేశం చడానికి మద్దతు ఇవ్వడం, వారికి అవసరమైన పత్రాలు సిద్ధం చేయడం, దుస్తులు, ప్రాథమిక అవసరాలు అందిం చడం, రాయబార కార్యాలయం సహాయంతో స్థానిక జైలు సందర్శన). లేబర్ ఆఫ్ ఇండియా కమ్యూనిటీకి లేబర్ ఆఫీ సర్ల సేవలు పొందడంలో సహాయం చేశారు. అంతేకా కుండా డాక్యుమెంటేషన్, సలహాలు ఇస్తూ వారికి సహాయం దించారు. ఈ

సందర్భంగా ఏపీ ఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ బి.హెచ్. ఇలి యాస్ మాట్లాడుతూ ఇంతటి సేవలు అందిస్తున్న రజనీ మూర్తి ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ లో భాగమైనందుకు సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా రజనీ, ఏపీ ఎన్నార్టీ స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ స్కూల్స్ లలో పనిచేసే ఉపాధ్యాయులకు, తనతో పాటు, ఇతర ఎన్నారై టోస్ట్ మాస్టర్లను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛందంగా 4 నెలల పాటు, వారానికి ఒకసారి రెండు గంటల చొప్పున ఈ శిక్షణ అందించారు. ఇంగ్లీష్ మాధ్యమంలో బోధించడానికి ఉపాధ్యాయులకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించు కోవడంపై శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ అధ్యక్షులు వెంకట్ ఎస్. మేడపాటి, సీఈఓ పి. హేమలత రాణి, రజనీ మూర్తి గారి సేవలను అభినందించి, ఖతార్ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సభ్యులతో కలిసి సన్మానించామని ఇలియాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సభ్యులు దొండపాటి శశికిరణ్, వర్జిల్ బాబు, మనీష్ రెడ్డి, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, ఖతార్ కో కన్వీనర్ జాఫర్ హుస్సేన్, కె. లక్ష్మణ్, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు నల్లి నాగేశ్వర రావు, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి గర్భిణీలు బాలింతలు వచ్చి అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఫర్ హా ఖాన్,హసన్ వలి, లు కోరారు సోమవారం మండల కేంద్రంలోని సుండుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ సెంటర్ లల్లో అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని పిల్లలు దృఢంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వెంక టలక్ష్మి, మాలెపాటి రజని, మమత, పాల్గొన్నారు.

జిల్లాలో మొదలైన తాగునీటి ఎద్దడి

సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు: సీపీఐ వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర–కడప రూరల్ : వేసవి ఆరంభంలోనే భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయి త్రాగునీటి ఎద్దడి మొదలైందని తక్షణమాధికారులు మీనా వేషాలు లెక్క పెట్టకుండా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన తప్పదని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు తాము అధికారంలోకి రాగానే నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు అందిస్తామని, పట్టణాలు 24 గంటలు నీళ్లు అందిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న వాగ్దానాలు అమలు కావడం లేదన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని ఇసుక మేటల కోసం దిగువకు వదిలేశారన్నారు. నిబంధనలకు పాత్ర వేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నేతలు అడ్డగోలుగా ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటు న్నారని, స్థానిక ప్రజలు భూగర్భ జలాలు దెబ్బతింటా యని భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి ఎదురవుతుందని అధికారులకు విన్నవిస్తే అడిగిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసిన వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియాను పెంచి పోషిం చిందన్నారు. గతంలో కోట్ల రూపాయల ఖర్చు చేసి చేపట్టిన సోమశిల బ్యాక్ వాటర్ తాగునీటి పైపులైన్ అర్ధాంతరంగా ఆగిపోయిం దని, పూర్తి చేయాల్సిన బాధ్యతనుండి ప్రస్తుత ప్రభుత్వం తప్పుకొని బ్రహ్మం సాగర్ నుండి కడపకు త్రాగునీటి పైపులైన్ అని మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టి ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేస్తున్న పాలకవర్గాలు ప్రజల అవసరాలు తీర్చడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు.

ప్రశాంత పోలింగే పోలీసుల లక్ష్యం : సిఐ టి.బాబు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య సజావుగా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణే పోలీసుల, కేంద్ర సాయుధ బలగాల లక్ష్యం అని అర్బన్ పోలీసు సి.ఐ.టి బాబు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి వివిఎన్ కె చైతన్య ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కోడూరు టౌన్ లో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కలసి కవాతు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగిం చుకునేలా చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలలో కూడా దశల వారీగా కవాతు నిర్వహిస్తామన్నారు.రానున్న ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామన్నారు. ఎస్ఐ హసావత్ డాక్టర్ నాయక్, పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కవాతు లో పాల్గొన్నారు.

పీస్ స్కూల్ విద్యార్థులను అభినందించిన డైరెక్టర్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : గత నెల ఫిబ్రవరి 28వ తేదిన కడప నగరంలో (మను) మౌలాన అజాద్ ఉర్దూ యూనివర్సిటీ అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ ఫెస్ట్ లో బహుమతులు గెలుపొందిన విద్యార్థులను పీస్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ అభినందించారు. వారిలో పోస్టర్ ప్రజెంటే షన్ లో మొదటి బహుమతి గెలుపొందిన సయ్యద్ ఫాజియా (9వ తరగతి), మోడల్ ప్రజెంటేషన్‌లో రెండవ బహుమతి గెలుపొందిన షేక్ నాజియా (8వ తరగతి) పఠాన్ ఆఫీఫా ఖానం (8వ తరగతి). అభినందించారు ఈ సందర్భంగా డైరెక్టర్ గౌస్ పీర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమలో ఉన్న మేధోశక్తిని ఉపయోగించి ఇలాంటి పోటీలలో పాల్గొని ఇటు పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. మా స్కూల్లో విద్యార్థులకు విద్యుత్ తో పాటు ఆటల పోటీలు సేవా కార్యక్రమాలు చిన్నతనం నుండే నేర్పుతామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పోటీలలో పాల్గొని మంచి బహుమతులు తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కోడూరు ఇంచార్జ్‌గా రూపానంద రెడ్డి

విశాలాంధ్ర సుండుపల్లె : కోడూరు ఇన్చార్జిగా నియమితులైన రూపానంద రెడ్డిని అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పై భగవాన్ సహాయ రెడ్డి,గజమాలతో సత్కరిం చారు. అనంతరం ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. విరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగినద న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి,పొట్టి శేష చలపతి,సుధాకర్ పాల్గొన్నారు.

తహశీల్దారుపై విచారణ చేపట్టాలి : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పెనగలూరు మండలంలోని దళితులకు సంబంధించిన భూములు అగ్రవర్ణాలకు కట్టబెట్టి దళితుడు పందికాళ్ల నారాయణకు తీవ్ర అన్యాయం చేసిన తహశీల్దారు శ్రీధర్ బాబు పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు.బుధవారం పెనగలూరు సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. క్షేత్రస్థాయికి వెళ్లి బాధితులతో మాట్లాడి జరిగిన అన్యాయంపై స్థానిక తహశీల్దారు ఇంద్రాణి వినతి పత్రం అందజేశారు.

చిన్నదండ్లూరులో గడపగడపకు ఎమ్మెల్యే

పలు అభివృద్ధి నిర్మాణాలకు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం ద్వారా మేలు జరిగిందని భావిస్తే మరోమారు ఆశీర్వదించాలని ప్రజలకు వినతి చేశారు. ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. ప్రతి ఇంటికి చేకూర్చిన ప్రయోజనాలతో కూడిన కరపత్రాలను ఈ సందర్భంగా శ్రేణులు ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని ఇల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మిం చిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు. ఉదయం ముద్దనూరు మండల పరిధిలోని బొందల కుంట గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే ముద్దనూరులో వైఎస్ఆర్ చేయూత పథకం కింద నాలుగవ విడత ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆయా కార్యక్రమాలలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సంక్షేమమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర- ఓబులవారిపల్లి: రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యంగా భావించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. మండల పరిధిలోని ము క్కావారిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ స్కిల్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, మండల కన్వీ నర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డిలతో పాటు వైఎస్ ఆర్సిపి నాయకులతో కలిసి సచివాలయ పరిధి లోని పలు గ్రామా లలో పర్యటిస్తూ జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ,ఎంపీపీ చీర్ల నాగమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, పెనగ లూరు,చిట్వేలి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్లు కేతా చక్రపాణి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎల్వి మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటి వ్ మెంబర్ హేమన వర్మ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,కొలూరి మధుసూదన్ రెడ్డి, పాపిరెడ్డి, తల్లెం భరత్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులుముక్కా వెంకటసుబ్బారెడ్డి , ముక్కా శ్రీకాంత్ రెడ్డి, ముక్కా నారాయణరెడ్డి,రాజు గారి చెంగల్రెడ్డి, రంపా బాలిరెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, మల్లెం ఈశ్వరయ్య,మారే సుకుమార్, చింత దుర్గారెడ్డి, ఎంపీటీసీ విజయ్, యూత్ సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, నందకిషోర్ రెడ్డి, దినేష్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి,సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడు తుందని కడప టిడిపి అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలో 37వ డివిజన్ అగాడి లో బుధవారం ఆమె టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబు సూరిటి భవిష్యత్తుకు గ్యారం టీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. స్థానిక ప్రజలకు టిడిపి మేని ఫెస్టో సూపర్ సిక్స్ పథ కాల కరపత్రాలను పంచి జీ చేసి, వాటి లబ్ధిని వివ రం గా వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షే మ పాలన కోసం చంద్రబాబుకు అధికారం కట్ట బెట్టా లని ఆమె కోరారు. కార్యక్రమంలో హరి ప్రసాద్, నజీరుద్దీన్,ముక్తియార్,వెంకటేశ్వర్లు, జహంగీర్,పాల్గొన్నారు.

సమాజ్‌వాది పార్టీ కార్యాచరణపై సమావేశం

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం సమాజ్వాది పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు భవనాసి వెంకట సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాచరణ పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజవాదీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు చర్చించడం జరిగింది అన్నారు. అనంతరం కడప జిల్లా అసెంబ్లీ అభ్యర్థుల సమక్షంలో అందరికీ సమాజ్వాది పార్టీ సింబల్ గాలి పంపు గుర్తును చూపించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాలకు వెళ్లి పార్టీ సింబల్స్ ను ప్రజలకు చూపించి ఓట్లు అభ్యర్థించాలని తెలిపారు ప్రతి ఒక్కరూ గెలుపు దిశగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. పార్టీ గుర్తుపై ఉమ్మడి కడప జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు అదే విధంగా కడప జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థులు పార్టీ కార్యక్రమాలు చేసుకుంటు టకు ముం దుకు పోవడానికి ప్రతి ఒక్కరు సూచనలు సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని అభ్యర్థులందరూ పాల్గొనడం జరిగింది.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని జి. ఉప్పలపాడు గ్రామంలో గురువారం ఉదయం 6 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొంటారని మండల వైసీపీ యువనాయకులు వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు తలమంచిపట్నం గ్రామం లో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం జరుగుతుందని కావున వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని వినయ్ కోరారు.

ఆలయ ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

విశాలాంధ్ర-సిద్ధవటం : కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామంలో లంకమల్ల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన 07-03-2024 నుండి 09-03-2024 వరకు జరిగిన మహా శివరాత్రి సందర్భంగా నిత్య పూజ స్వామిని దర్శించుకున్న భక్తులకు చలివేంద్రాల వద్ద దాతలు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులను దృష్టిలో ఉంచుకుని పంచలింగాల ఆవరణలో మరియు నిత్య పూజ స్వామి దేవస్థానం ఆవరణలో భక్తులు పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు విస్తరులు వాటర్ ప్యాకెట్లు తదితర వ్యర్థ పదార్థాలను అటవీశాఖ వారు పర్యవేక్షణలో ప్రధాన రహదారిలో వంకలో కోనేరు వద్ద కూలీలతో తొలగించి శుభ్రం చేశామని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండారెడ్డి,చంద్ర పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులు హేనోసిస్ జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం పోటీలలో ప్రతిభ

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు బి.టెక్ - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము లో మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు తమిళనాడు రాష్ట్రము లోని కోయంబత్తూర్‌లోని డాక్టర్ ఎన్‌జిపి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జరిగిన "హెనోసిస్" జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం పోటీలలో ప్రతిభ కనపరిచి రెండు, మూడవ బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. వి శరణ్, జి తేజ పరిశోధన పత్ర పోటీలలో రెండవ బహుమతి మరియు హర్షవర్ధన్, తేజ లు అదే పోటీలలో మూడవ బహుమతి పొందినట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము అందజేసినట్లు ఆయన అన్నారు. ఎన్. అనిల్ కుమార్, జె. అనూష, ఆర్. అరవింద్, వై. భరత్, ఎన్. దశరథ రెడ్డి, ఎం. లక్ష్మీదేవి లు ఇతర పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరిచినట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కల్పన తదితరులు అభినందనలు తెలియాజేశారు.

వడదెబ్బతో జాగ్రత్త - నిర్లక్ష్యమే ప్రాణాంతకం-డాక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-పీలేరు: వడదెబ్బకు గురైన బాధ్యుడికి తక్షణ చికిత్స అవసరమని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకమని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ "వడదెబ్బ - ప్రాణాంతకం" అంశముపై గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.శరీరంలోని సహజ ఉష్ణోగ్రత కి బయటి అధిక ఉష్ణోగ్రతలు తోడైతే శరీరంలో కలిగే ప్రతికూల మార్పునే వడదెబ్బ అంటారని,ఈ పరిస్థితి నుండి మనల్ని మనం కాపాడుకోవడములో భాగంగా అధిక జాగ్రత్తలు వహించాలని,నీడ పాటున ఉంటూ ద్రవాహారాలు అధికంగా తీసుకోవాలని,అధిక శరీర ఉష్ణోగ్రతలు,వేగంగా శ్వాస తీసుకోవడం, కొందరిలో ఫిట్స్, శరీరం పొడి బారడం, నీరసం ,వాంతులు,వికారం, దప్పిక, గుండెతడ, వణుకు, గుండె వేగంగా కొట్టుకోవడం, బాధ్యుడు సమయం స్థలం గుర్తించకపోవడం, బిపి తగ్గడం, వడదెబ్బ గా అనుమానించి తక్షణం దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స పొందాలని,వడదెబ్బ నుండి రక్షించుకోవదానికి మేలైన అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని డాక్టర్ చంద్రశేఖర్ తల్లులకు సూచన లిచ్చారు.కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,పర్యవేక్షకులు కృష్ణయ్య,ఏ యన్ యం నాగవేణి, యంయల్ హెచ్ పి/సి హెచ్ ఓ.కుముద,ఆశా కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడండి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: కెవి పల్లి మండలంలోని మఠంపల్లి గ్రామపంచాయతీలోని కలికిరి వాండ్లపల్లి పేద గిరిజనలు ఉండడానికి ఇల్లు లేక ప్రభుత్వ స్థలంలో చిన్న గుడిసెలు వేసుకుంటుంటే జీర్ణించుకోలేకపోతున్నా రెవిన్యూ అధికారులు, పోలీసులు, సాక్షాత్తు ఎంపీనే గిరిజనుల దీనస్థితి చూసి చలించిపోయి కట్టరాయిలతో బెస్ మట్టం వేసుకొని ఇల్లు కట్టుకోండి అని ఆర్థిక సాయం కూడా చేయడం జరిగింది రెవిన్యూ అధికారులకు పోలీసులు ఫోన్లు చేసి అక్కడ ఘర్షణలు జరుగుతాయి మేము వస్తున్నాము మీ రెవెన్యూ అధికారులను పంపించండి అని తాహసిల్దార్ కు ఫోన్ ద్వారా చెప్పడంతో మేము రెవిన్యూ అధికారుల ను పంపించి అక్కడ పనులు ఆపామని తాహసిల్దార్ చెబుతున్న విధానం చూస్తే వీరు గిరిజనులకు ఏమాత్రం న్యాయం చేస్తారో అర్థం అయిపోతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ అన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కలికిరి వాండ్లపల్లి లో గిరిజనుల ఇళ్ళ మీద చూపించిన శ్రద్ధ మండలంలో అన్య క్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాల మీద చూపిస్తే బాగుంటుందని ఆయన హితువు పలికారు.

గీతాంజలి మృతికి టిడిపి జనసేన కారణం

విశాలాంధ్ర-పీలేరు: గీతాంజలి మృతికి టిడిపి జనసేన పార్టీలు పెట్టిన తప్పుడు పోస్టులే కారణమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మహిళలతో గీతాంజలి చిత్రపటంతో నిరసన తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలి ఇస్లాం పేటకు చెందిన గీతాంజలి ఓ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు తో నేడు చాలా సంతోష్దాయకమని ఆయన పెట్టిన పథకాలు మాలాంటి పేదవారి దరి చేరడం స్టేజి మీద ఇంటి పట్టాలు తీసుకోవడం మరింత ఆనందంగా ఉందని మీడియా ముందు తెలియజేసినంతో అది సోషల్ మీడియాలో హల్ చల్ అయింది దీంతో టిడిపి వైసిపి నాయకులు గీతాంజలి తీవ్రంగా విమర్శించి పోస్టులు పెట్టడంతో మనస్థాపానికి గురైన ఆమె రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమైన విషయమని ఆమె మృతికి టిడిపి జనసేన బాధ్యత వహించాలని ఎమ్మెల్యే ఆరోపించారు ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ జీనత్ సఫి, టూరిజం శాఖ కమిటీ మెంబర్ షాకీర్ హుస్సేన్, వేర్ హౌస్ గోదాం శాఖ డైరెక్టర్ నాగరాజమ్మ, సపూరా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లి : లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలను కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి చేతుల మీదగా అందజేశారు. బుధవారం పంచాయతీలోని లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు. జగనన్న గృహ నిర్మాణ పథకం కింద 238 మందిని అధికారులు అర్హులుగా గుర్తించారు.. వారికి సర్పంచ్ చలపతి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను అందించారు. అదేవిధంగా పంచాయతీలోని రేషన్ కార్డు కలిగిన 369 మందికి ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జగనన్న ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు ఓ వరం లాంటివి అన్నారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడినప్పుడు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఏ ఆస్పత్రి లోనైనా ఈ ఆరోగ్య శ్రీ కార్డును ఉపయోగించుకోవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎ ఇర్ఫాన్, విఆర్ఓ స్వర్ణలత, పంచాయతీ సెక్రెటరీ బాబా మస్తాన్ లతోపాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

కాళ్లు అరిగేలా తిరుగుతున్న న్యాయం జరగలేదు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : బుధవారం స్థానికడిఎస్పీ కార్యాలయం ముందర బాధితులు విలేకరులతో మాట్లాడుతూ. రామసముద్రం మండలంకి చెందిన కళావతమ్మ గత సంవత్సరం నుంచి అధికారులు చుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం జరగలేదని, వారి గజ్జల వారి పల్లి కి చెందిన రాజప్ప తమ ఆవులు పాలు పిండి చెప్పి.తమ బతుకు తెరువు కోసం బెంగళూరుకు వెళ్లడంతో. తమ ఆవులను రాజప్పకు మేపమని చెప్పడం జరిగింది. సంవత్సరం తర్వాత తమ గ్రామానికి వచ్చిన వెంటనే ఆవులు ఇవ్వకుండా తమ ఇంటిలో ఉన్న ఒక ఆవును కూడా దొంగతనంగా పట్టుకుని వెళ్ళడని. పోలీసులకి ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ గతంలో ఉన్న డిఎస్పి కేశప్ప వాళ్ళ ఆవులు ఇవ్వాలని. లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తావని చెప్పడంతో ఆవులు ఇస్తానని ఒప్పుకున్నాడు. గత ఆరు నెలల నుంచి ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్ కూడా వెళ్ళామని. ఎస్పీ కార్యాలయం కూడా వెళ్లి ఎస్పీకి తమ గోడును చెప్పుకున్నామని. చెప్పుకున్న ఇంతవరకు తమకు న్యాయం జరగలేదని. డిఎస్పి కార్యాలయం ఆవరణంలో విలేకరులతో తమ ఆవేదనను చెప్పుకుంది. ఇప్పటికైనా ఉన్నతఅధికారుల స్పందించి తమ ఆవులు తనకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంది. లేనిపక్షంలో ఆత్మహత్య శరణం అని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం: రెడ్డి సాహెబ్

విశాలాంధ్ర-రామసముద్రం : అరాచక వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయకర్త రెడ్డి సాహెబ్ పిలుపునిచ్చారు. బుధ వారం ఆయన రామసముద్రం మండలంలో పర్యటించారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు ఇప్పటికే ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో ప్రజలలోకి తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డీ, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇ రవీంద్ర, మదనపల్లి పట్టణ ఉపాధ్యక్షులు పాలేటి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్, నిమ్మనపల్లి మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, అన్నమయ్య జిల్లా మీడియా కోఆర్డినేటర్ రఫీ,అన్వర్,రమేష్, అమీర్ జాన్, భానుప్రకాష్, సయ్యద్, సోను, తదితరులు పాల్గొన్నారు.

నేడు పీలేరులో హైదరాబాద్ హలీం



విశాలాంధ్ర-పీలేరు: ఉమ్మడి రాష్ట్రాల రాజధాని అయిన హైదరాబాదులోహలీమ్ గత 20 సంవత్సరాలుగా దేశస్థాయిలో పరిస్థితి చెందినది ఈ హలీమ్ అంటే గతంలో ఎవరికి తెలియదు. ప్రతి సంవత్సం వస్తున్నరంజాన్ పండుగను పురస్కరించుకొని ఈ హలీం ను తయారు చేస్తారు. ముస్లింలు సహేరీ చేసిన తర్వాత 14 గంటల పాటు అన్నపానీయాలు ముట్టరు సాయంత్రం పూట పుష్టికరమైన హలీంను తింటే ఆ దినం కోల్పోయిన శక్తిని వెంటనే పుంజుకుంటారు. ఈ హలీం ను ఎముకలు లేనిపొట్టేలు మాంసాన్ని బాగా హల్వా లాగా ఉడకబెట్టి అందులో స్వచ్ఛమైన నెయ్యి బాదంపప్పు జీడిపప్పు ఎండు ద్రాక్ష ఇతర పప్పు దినుసులు వేసి బాగా గంజి లాగా తయారు చేస్తారు. ఇదేవిధంగా కోడి మాంసం తో కూడిన హలీం ను తయారు చేస్తారు. హైదరాబాద్ తర్వాత మదనపల్లి కి చెందిన జిలాని సాహెబ్ క్యాటరింగ్ అనే వ్యక్తి గత పది సంవత్సరాలుగా మదనపల్లిలో ఈ హలీం ప్రారంభించారు. అక్కడి ముస్లింలు ఉపవాస దీక్ష తర్వాత ఈ హలీం ను ఎక్కువగా స్వీకరిస్తారు మరియు వారి కుటుంబానికి కూడా పార్సెల్ లాగా తీసుకెళ్తారు. జిమ్ కంటే హలీం బలమైనది. గత ఐదు సంవత్సరాలుగా పీలేరు పట్టణంలో పంచాయతీ కార్యాలయం ఎదుట జిలాని క్యాటరింగ్ అనే వ్యక్తి ప్రారంభించారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాల వారు సాయంత్రం సమయంలో హలీం తీసుకుని వారు తిని వారి కుటుంబాలు కూడా తీసుకెళ్తున్నారు. ఈ హలీం ను ఒక ముస్లింలే కాక ఇతరులు కూడా తీసుకొని వెళుతుంటారు ఇలా రంజాన్ మాసం 30 రోజులు వాడటంతో వారు ఉపవాసం ఉన్నప్పటికీని వారి ఇంకా ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని జిలాని , ఖాదర్ వలీ తెలిపారు.

ప్రతి వ్యక్తి సేవా భావాన్ని పెంపొందించుకోవాలి :పద్మనాభ నాయుడు



విశాలాంధ్ర-మదనపల్లి : ప్రతి వ్యక్తి సేవాభావాన్ని పెంపొందించుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని చిత్తూరు అమ్మఒడి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభ నాయుడు అన్నారు. బుధవారం ఆయన మదనపల్లి లోని బాల సదనము స్కూల్ ను సందర్శించారు. గతంలో చిత్తూరులో తమ ఆశ్రమంలో మతిస్థిమితం లేని ఓ మహిళకు జన్మించిన శ్రీనిధి అనే బాలికను పది సంవత్సరాలుగా బాగోగులు ఇస్తున్నారు. అంతేకాకుండా ఆ అమ్మాయికి విద్యాబుద్ధులు నేర్పించే దిశలో భాగంగా 2020 సంవత్సరం స్థానిక బాల సదనము నందు చేర్పించారు. అప్పటి నుండి ఆ అమ్మాయి ప్రతి పుట్టినరోజు ఆయన ఇక్కడికి వచ్చి ఆశీస్సులు అందించేవారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీనిధి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని ఆ అమ్మాయి చేత కేక్ కట్ చేయించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభనాయుడు దంపతులతో పాటూ సాయి డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకురాలు రేణుక, అనసూయ, ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు స్వాతి, బాల సదనము స్కూల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

కొండంత అండగా సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: బాధిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి కొండంత అండగా నిలబడుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజక వర్గంలోని 9 మంది లబ్ధిదారులకు రూ 8.10 లక్షల విలువ చేసే చెక్కులను శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన వారికి ఆ ఇంటి పెద్దకొడుకుగా సీఎం జగన్ నిలుస్తున్నారన్నారు. బాధితులకు ఈ సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోం దన్నారు. ముఖ్యమంత్రి జగన్ సహకారాన్ని మరువలేమని సహాయనిధి అందుకున్న లబ్ధిదారుల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, ఎంపిటిసి మీసాల ఆంజనేయులు, కృష్ణయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామిని దర్శించుకున్న కర్ణాటక భక్తులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలోని ఎండపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంనకు కర్ణాటక రాష్ట్రం నుంచి హుబ్లీ రాణిబెన్నూర్ అనంతపురం బళ్లారి తదితర ప్రాం తాల నుంచి అధిక సంఖ్యలో రాయచోటి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతరకు వచ్చారని అలాగే ఎండపల్లి నందు ఉన్న శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్నారని అర్చకులు మహేష్ స్వామి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక నుంచి వచ్చే భక్తులకు కాలభైరవ స్వామి ఉచితంగా అభిషేకాలు అర్చనలు చేశామన్నారు. కర్ణాటక భక్తులకు శ్రీ కాలభైరవ స్వామి చరిత్ర చదివి అర్థం అయ్యేటట్లు కర్ణాటక భాష అయిన కన్నడలో తెలియజేసిన ట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కర్ణాటక భక్తులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీ సీఈ బదిలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నాగరాజును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయనను విద్యుత్‌సౌధకు బదిలీ చేయగా విజయవాడ నుండి గౌరీపతిని ఆర్టీపీపీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గౌరీపతి నేడోరేపో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. గతంలో ఎన్నడూ లేని తరహాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీలు జరిగాయన్న వాదన ఉద్యోగ, కార్మిక వర్గాల నుండి వినిపిస్తోంది.

.. సమస్యలు పరిష్కరిస్తాం

(మొదటి పేజీ తరువాయి) ఉద్యోగుల సమస్యలు పై ప్రభుత్వంతో మాట్లాడి పరిస్కారం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సహ అధ్యక్షులు దస్తగిరిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుల వై. ప్రసాద్ యాదవ్, కోశాధికారి రంగారావు, రాష్ట్ర కార్యదర్శులు జగదీష్, కృష్ణారెడ్డి,సుబ్బారెడ్డి,రంజిత్ నాయుడు, రాంప్రసాద్,కర్నూల్ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, చిత్తూరు అధ్యక్షులు రాఘవులు, అనంతపురం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా నాయకులు, జడ్ పి రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ రాష్ట్ర నాయకులు శివారెడ్డి,నాగముని, పెన్షనర్ల అధ్యక్షులు చెన్నారెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి, ఉపాధక్షులు టి. శ్రీనివాసులు, నరసింహారెడ్డి, బాలపుల్లయ్య, జాయింట్ సెక్రెటరీ పోలిరెడ్డి, జయలక్ష్మి మరియు ట్రేసిరర్ నిత్యపూజయ్య, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, సెక్రెటరీ సైలేశ్వరరెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు పద్మనాభం, రాజగోపాల్ రెడ్డి, చాందుబాషా, జాయింట్ సెక్రెటరీ, మోహన్ రెడ్డి, శుభాషిణి, రాజు, బాదుల్లమరియు జిల్లా లోని అన్ని తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు 2000మంది పాల్గొన్నారు.

మొల్లపై జాతీయ సదస్సు నిర్వహిస్తాం

విశాలాంధ్ర-కడప వైవీయూ : మహా కవయిత్రి మొల్లమాంబ పై జాతీయ సదస్సును యోగి వేమన యూనివర్సిటీలో త్వరలో నిర్వహిస్తామని వై వి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం వైవియూలోని కవయిత్రి మొల్ల సమావేశం మందిరంలో మొల్ల జయంతి సభ నిర్వహించారు. ఆచార్య చింతా సుధాకర్ మొల్ల రామాయణంపై పరిశోధక విద్యార్థులు పరిశోధనలు చేసేందుకు కూడా అనుమతి ఇస్తామన్నారు. సమా ధ్యక్షత వహించిన తెలుగు శాఖాధిపతి ఆచార్య జి.పార్వతి, ఆచార్య తప్పెట రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు 700 సంవత్సరాల క్రితమే పెద్దపీట వేసిన మొల్ల ముందడుగు వేసి నాటి సమాజాన్ని ఎదిరించి మొల్ల రామాయణంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ మొల్ల సప్త శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏడు ప్రదేశాలలో జయంతి సభలు నిర్వహించి, మొల్ల రామాయణంలోని ఆదర్శాలను విద్యార్థులకు మహిళలకు తెలియచెప్పానన్నారు. రాయచోటికి చెందిన అష్టావధాని లోకా జగన్నాథశాస్త్రిని మొల్ల సాహితీ సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అనంతరం మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావును విసి సత్కరించగా వీసిని హనుమంతరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ ఆచార్యులు ఆచార్య ఈశ్వర రెడ్డి, ఆచార్య పార్వతి, ఆచార్య రమాదేవి, ఆచార్య వినోదిని పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులుగా చేయడమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బుధవారం పోరుమామిళ్ల మండల పరిషత్ ప్రాంగణంలో పోరు మామిళ్ల, బి కోడూరు మండలాలకు సంబంధించిన వైయస్సార్ చేయూత కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి, ఫుడ్ కమిషనర్ చిత్త విజయప్రతాపరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఎలక్షన్లకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి మహిళను లక్షాధికారులను చేస్తానని చెప్పడం చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హత కలిగిన ప్రతి మహిళా అకౌంట్లో లక్షలాది రూపాయలు నేరుగా వేయడం జరిగిందన్నారు. డ్వాక్రా ఋణమాఫీ నాలుగు దపాల్లో పూర్తిగా వేయడం జరిగిందన్నారు. సున్నా వడ్డీ పూర్తిగా ఇవ్వడం జరిగిందని ఇప్పుడు జగనన్న చేయూత ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి వేయడం జరిగిందన్నారు. జగనన్న రాకపోతే సచివాల వ్యవస్థ సంక్షేమ పథకాలు అన్ని ఆగిపోతాయని కావున మహిళలందరూ కచ్చితంగా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైఎస్సీపీ నాయకులు భాష, మాజీ జెడ్పిటిసి దేశాయ్ శారదమ్మ, ఎక్స్ ఎంపీపీ ఈశ్వరమ్మ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సింగిల్ విండో అధ్యక్షులు వెంగలరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు ఏపీ డి సుబ్బారెడ్డి, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్వర పరిష్కారం కోసమే జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు బుధవారం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ మాట్లాడుతూ 16వ తేదీన సిద్ధవ టం కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుంది. కనుక దీర్ఘకాలి క సివిల్ మరియు క్రిమినల్ కేసులు సత్వర పరిష్కారం కోసం కక్షిదారులు మీ లాయర్ల తో సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి శ్రీని వాస కళ్యాణ్ అన్నారు. అన్ని రకాల ఆమో గ్యమైన కేసులు పరిష్కారం చేసుకోవాలన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణంలోని బుధవారం శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది.విద్యార్థులకు కుటుంబ బాధ్యతలు , గౌరవ మర్యాదలు , నైతిక విలువలు ,కుటుంబ కష్ట నష్టాలు గురించి ఎలా ఉండాలో తెలియచెప్పే నాటి విధానం పై సమగ్ర పరిశీలన పై విద్యార్థులకు అవగాహన కల్పించామని ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలిపారు.విద్యార్థినీ ,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగులను బదిలీ చేయడం తగదు: టీడీపీ

విశాలాంధ్ర - ప్రొద్దుటూరు: సబ్ స్టేషన్ లలో ఉద్యోగులను బదిలీ చేయడం తగదు అని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక అన్న క్యాంటీన్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్లలో ఉద్యోగులను బదిలీ చేయించి కొత్తవారిని నియమించడం సరికాదు అని, ప్రొద్దుటూరు పరిధిలోని 3 సబ్ స్టేషన్ లలో ఉద్యోగాల నియామకం అంటూ ఇక్కడ వారిని బదిలీ చేయించి, కొత్త వారిని నియ మించడం కోసం లంచాలు కూడా తీసుకుంటున్నారని, ప్రజలు మోసపోరాదని సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత ఈ వ్యవహారం పై విచారణ జరిపిస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు లో టిడిపి టికెట్ ఎవరికి ఇచ్చిన సమిష్టిగా కృషి చేసి గెలుస్తామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పదే పదే స్వంత నిధులతో మసీదుల నిర్మాణం, ఇమాం, మౌజన్ ల ఇంటి నిర్మాణానికి సహాయం అంటున్నారని, కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇళ్ల పట్టాలు అందిస్తే ఈయన చేసినట్లు మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖలీల్ పాల్గొన్నారు.

ఉద్యోగాల క్రమబద్ధీకరణకు స్టాఫ్ నర్సులు నిరసన

విశాలాంధ్ర- కడప : ఉద్యోగాల క్రమబద్ధీకరణకోసం ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ పిలుపుమేరకు కాంట్రాక్ట్ విధానంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే స్టాఫ్ నర్సులు బుధవారం అరగంట పాటు నిరసన వ్యక్తం చేశారు. రోగులకు సేవలందిస్తూనే వారికి ఇబ్బంది లేకుండా 30 నిమిషాల పాటు నిరసన వ్యక్తం చేస్తూ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రులలో నిరసన చేపట్టిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు విధానంలోనే స్టాఫ్ నర్సులుగా కొనసాగుతున్న మేము ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని డిమాండ్ తో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి , అధికారుల దృష్టికి వినతి పత్రాల రూపంలో వేడుకోవడం ఇవ్వడం జరిగిందన్నారు .అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ,ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశంపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం ఎంతో ఆవేదన కలిగిస్తుందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే నిర్ణయంతో ఉన్నట్లు కనిపించడం లేదన్నారు.దీంతో మరింత ఆవేదన గురయ్యామన్నారు. కోవిడ్ మహమ్మారి కొందరు నర్సింగ్ అధికారుల ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు .అయినా నర్సింగ్ అధికారులు ప్రాణాలకు తెగించి రోగులకు సేవలు అందించడం జరిగిందన్నారు .ఈ పరిస్థితుల్లో బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏరియా ఆసుపత్రిలో యోగులకు ఇబ్బంది కలగ కుండా 30 నిమిషాల పాటు శాంతియుత నిరసన తెలపాలని వచ్చిందన్నారు . అంతే కాకుండా మాకు జరిగిన అన్యాయానికి చిహ్నంగా నల్ల రిబ్బన్లను ధరించి విధులకు హాజరు అవ్వబో తున్నారు న్నారు. ఇప్పటికైనామా సమస్యవపై వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ ఉద్యోగ సాధనకు సహకరించాలన్నా రు. రాష్ట్ర పరిధిలో కాంట్రాక్ట్ వ్యవస్థలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని , సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఇవీ డిమాండ్లు: రాష్ట్ర పరిధిలో పనిచేస్తున్న డిఎంఈ ఏపీ వి వి పి హెచ్ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ అందర్నీ రెగ్యులర్ చేయాలని, భవిష్యత్తు నోటిఫికేషన్లో స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలి చనిపోయిన వారికి 50 లక్షల రూపాయల బీమా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని,వేర్వేరు విభాగాల్లో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారి సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మెటర్నిటీ సెలవులు ,మేల్ నర్సెస్ కి అమలు చేయాలి విధి నిర్వహణలో చనిపోయిన నర్స్ కుటుంబంలో ఒకరికి కారుణ్య ఉద్యోగం వర్తింపజేయాలని , కుటుంబాలకు దూరమై ఒంటరి జీవితం జీవిస్తూ కుటుంబ సమస్యలతో పోరాడుతున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు పరస్పర అంగీకార ,మరియు రిక్వెస్ట్ బదిలీలు వెంటనే అమలు చేయాలని,ఒకే క్యాడర్ ఒకే జీతం అమలు చేయాలనినే పలురకాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నిరసన కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు హైదునాయక్, శ్రీనివాసులు, శామ్యూల్ ,కమాల్ బి, హేమలత ,పుష్ప ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కంచుకోటకు బీటలు

కమలాపురం నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర-చెన్నూరు : కమలాపురం నియోజక వర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుంభస్థలం బద్దలవుతుందా అంటే అవుననే అంటు న్నారు నియోజకవర్గ ప్రజలు. ప్రతిరోజు నియోజక వర్గం లోని ఏదో ఒక మండలంలో తెలుగు దేశం పార్టీలోకి భారీగా వలసలు వస్తూనే ఉన్నాయి. ఎక్కడ చూసినా జనం టిడిపి వైపే వస్తున్నారు. నియోజక వర్గంలోని 6 మండలాలలో చెన్నూరు, సికె దిన్నె, కమలాపురం, వల్లూరు మండలాలలో తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉందని, ప్రజల నుండి మంచి ఆదరణ కూడా లభిస్తుందని కొన్ని సర్వేల ద్వారా తెలుస్తోంది. పెండ్లిమర్రి, వీయన్ పల్లి మండలాలలో వైసీపీకి కొంత బలం ఉన్నప్పటికీ ఇప్పటి పరిస్థితులను బట్టి టిడిపి అభ్యర్థి పై సానుభూతి ఎక్కువగా ఉందని, ప్రస్తుత ప్రజాప్రతినిధి పై నాయకులలో, కార్యకర్తలలో అసమ్మతి ఉన్నట్లు వినిపిస్తున్నాయి. పెండ్లిమర్రి మండలానికి వస్తే వైసీపీకి మంచి పట్టు ఉన్నప్పటికీ ఆ పార్టీలో ఉన్న అసంతృప్తి, విభేదాలతో పాటు ప్రజాప్రతినిధిపై అసంతృప్తి ఉందని పలువురు ముఖ్య నేతలు టిడిపి వైపు వచ్చేలా చేస్తుంది. 2019 లో వైసీపీ అధికారంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కి మామగా ఉండి కూడా ఆయన స్వార్థం చూసుకున్నారే తప్ప మాకు ఎటువంటి లబ్ది చేకూర్చలేదని బాహాటం గానే విమర్శిస్తున్నట్లు తెలుస్తోంది. పెండ్లిమర్రి మండలంలో వచ్చిన మెజారిటీని ఈమారు టిడిపి గండి కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే వీఎన్ పల్లి మండలంలో సర్వరాయ సాగర్ క్రింద ఆ ప్రజా ప్రతిని ఆస్తులు పెంచుకోవడం మినహా ఏ ఒక్క కార్య కర్త కు సరైన న్యాయం చేయలేదని, ఆ పార్టీని వీడి టిడిపి లోకి వలసలు మొదలయ్యాయి. వల్లూరు విష యానికి వస్తే ప్రస్తుత ఆర్టీసీ చైర్మన్ సైతం ఆ ప్రజా ప్రతినిధిపై అసం తృప్తిలో ఉంటూ ఏదో నామ మాత్రం గా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతు న్నారు అన్న వినికిడి వినిపిస్తోంది. ఆ ప్రజా ప్రతినిధి ముఖ్య అనుచరులు కూడా ఈ మారు టిడిపి విజ యానికి అంతర్గత మద్దతు అంది స్తామని చెబుతు న్నట్లు సమా చారం. ఇక చెన్నూరు, చింతకొమ్మ దిన్నె మండ లాలలో టిడిపి బాగా పుంజుకుందని ఈ మండలాలలో మంచి మెజార్టీ వస్తుందని చెబుతు న్నారు. ఇక కమలాపురం విషయానికి వస్తే వైసిపి దాదాపుగా ఈ మం డలంలో తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. గతం లో వైసిపిని భుజానికి ఎత్తుకొన్న నేతలు ఇప్పుడు మొక్కుబడిగా కార్యక్రమా లు చేస్తున్నారే తప్ప మనస్ఫూర్తిగా వైసిపిని గట్టెక్కిం చాలనె భావన లేనట్లు స్పష్ట మవుతుంది. మొత్తం మీద కమలాపురం నియోజకవర్గంలో పుత్తా హవా కొనసా గుతోందని, మంచి మెజార్టీ రావడం తధ్య మని టిడిపి నేతలే కాదు, వైసీపీ నేతలు చెప్పుకోవడం గమనార్హం.

నేడు జరిగే నిరసనలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజంపేట: బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలని ఈనెల 14వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయం లో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలోఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షు లు ఎమ్మెస్ రాయుడు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవర బికేయంయు రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి జి నరసింహులు పాల్గొని మాట్లాడారు. నిరంకుశ పరిపాలన సాగిస్తున్న కేంద్ర బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభు త్వాన్ని గద్దించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం అవ్వాలని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పం టలకు సీటు 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చే యాలని, కేరళ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరావు, జి గంగయ్య పాల్గొన్నారు.

స్థానిక నాయకులకు టికెట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నికల సమయంలో మాత్రమే కడపలో కనపడే నాయకులకు టికెట్ కాకుండా, స్థానిక నాయకులకే టిడిపి టికెట్ ఇవ్వాలని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బిడోళ్ల స్వర్ణలత సీనియర్ నాయకురాలు మీనాక్షి మాజీ కౌన్సిలర్ రామలక్ష్మమ్మ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మహిళా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ఎన్నో సమస్యల ను ఎదుర్కొంటూ 20 సంవత్సరాలుగా టిడిపి కోసం కష్టపడి పని చేస్తూ ఉన్నామని చెప్పారు. ఎన్నో పోరాటాల్లో పాల్గొన్న తాము జైలుకు కూడా వెళ్లామని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జెండా పట్టుకునేందుకే భయపడుతున్న రోజుల్లో ధైర్యంగా నిలబడి పోరాడేమని చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన మమ్మల్ని 20 24 ఎన్నికలు వచ్చేసరికి మాధవి రెడ్డికి టికెట్ ఇచ్చారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన పాత కార్యకర్తలు, నాయకులు తమకు అవసరం లేదు అన్నట్లు వ్యవహరిస్తూ ఉందని విమర్శించా రు. చంద్రబాబు నాయుడు మరొకసారి ఆలోచించి కడప టికెట్ను స్థానికులకు ఇవ్వాలని కోరారు. నిరసనలో తాటి గిరి నిర్మల, దేవి, శ్రీదేవి, మల్లేశ్వరి, కటారి స్వర్ణలత, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలను తక్షణమే ఇవ్వాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-వేంపల్లె: అంగన్వాడీ కార్యకర్తల కు పెండిం గులో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక వేంపల్లి మండల కేంద్రంలోని ఎన్జీయు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ పోషణ ప్రీస్కూల్ పిల్లలకు పాలు, బియ్యం, నూనె,కందిపప్పు, గ్రుడ్లను ప్రభుత్వం రెండు నెలలుగా అంగన్వాడి సెంటర్లకు సరుకులు సక్రమంగా అందించడం లేదని దీనివలన సెంటర్స్ లో పిల్లలకు ఏమి వండిపెట్టాలో తెలియని పరిస్థితుల్లో అంగన్వాడి టీచర్స్ ఉన్నారని తెలిపారు. సమ్మె కాలంలో ఇస్తామన్న వేతనం తక్షణమే ఇవ్వాలని గత మూడునెలలుగా పెండింగ్లో ఉన్న అద్దె బకాయిల బిల్లులను తక్షణమే అకౌంట్లో జమ చేయా లని సకాలంలో వేతనాలు రాకపోవడంతో నిర్వహణ బాధ్య త భారమైపోయిందని సెంటర్ నిర్వాణ కోసం బయట నుంచి అప్పు తెచ్చుకొని సెంటర్ నడుపుతున్నట్లు తెలిపారు. 14 రకాల యాప్స్ తో అంగన్వాడీలపై రోజు రోజుకు పని భారం పెరిగిపోతున్నదని తక్షణమే ఎఫ్ఆర్ఎస్ యాప్ ను రద్దు ఆయన డిమాండ్ చేశారు.

వేతనాలు ఇచ్చి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : రిసొల్యూట్ ఫార్మాసూటి కల్స్ యాజమాన్యం తమకు రావలసిన రెండు నెలల వేతనాలు, మూడు నెలల ఇతర ఖర్చులు ఇచ్చి ఆదుకోవాలని ఆ కంపెనీలో పనిచేస్తున్న మెడికల్ రెప్లు టీఎస్ రామకృష్ణ, దస్తగిరి లు ఒక ప్రకటనలో కోరారు. తాము ప్రస్తుతం కూడా ఇదే కంపెనీలో మెడికల్ రెప్ లుగా పనిచేస్తు న్నామని ఉన్నట్లుండి వేతనాలు నిలిపివేయడంతో తమ కుటుం బాలు ఆర్థికంగా అవస్థలు పడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాకు సంబంధించి తమ ఇద్దరికీ వేతనాలు నిలిపివేశార న్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యా ప్తంగా తమతో పాటు మొత్తంగా 14 మందికి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహులు వేతనాలు నిలిపివే యడంతో ఇబ్బందులు పడుతు న్నామన్నారు. ఈ విషయమే కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కు వ్రాతపూర్వకంగా తాము ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. సిఐటియు అనుబంధంగా ఉన్న తమ మెడికల్ రెప్ ల అసోసియేషన్ కూడా ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం తాము ఫీల్డ్ కి వెళ్లాలన్న చేతులు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తాము కంపెనీ నిర్దేశించిన లక్ష్యాల ను చేస్తున్నామని అయినప్పటికీ వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు తమకు న్యాయం చేసి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.

వృద్ధాశ్రమంలో విజయజ్యోతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కాశినాయన : మండల పరిధిలోనిఓబులాపురం సమీపంలో గల వివేకానంద వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి . ఎన్ డి విజయ జ్యోతి 58వ జన్మదిన వేడుకలు అక్కడ జరుపుకున్నారుఅక్కడ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ నా యొక్క జన్మదిన వేడుకలు ఈ యొక్క వృద్ధ ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఎంతోమంది పేదలు వృద్ధాప్య సమయంలోవారికి సమయానికి భోజనము ఉండటానికి ఆశ్రమం కల్పించిన రామకృష్ణ రెడ్డి రామ తులసమ్మను ఆమె అభినందించారు ఈ యొక్క వృద్ధాశ్రమంలో నా వంతు సహాయ సహకార ఎల్లవేళలా ఉంటాయని ఆమె తెలిపారు కన్న తల్లిదండ్రులకు భోజనం పెట్టని వారిని దేవుడు ఎప్పుడు కూడా క్షమించదని ఆమె ఈ సందర్భంగా వారికి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లగుంట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పదవ తరగతి విద్యార్థుల కు విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థు లు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికా బద్ధంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన పేర్కొన్నారు. మంచి వాతావర ణంలో ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్యం మెలుకువలను పాటించాలని ఆయన సూచించారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకునే విధంగా వారి తల్లిదండ్రు లు కూడా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు చదువు కున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కష్టపడి చదివి మంచి పేరు తీసుకురా వాలన్నారు. తమకు పరీక్షలకు అవసరమైన విద్యా సామాగ్రిని తెలుగు ఉపాధ్యాయులు అందజేయడం పట్ల విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేశారు. తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేస్తూ, విద్యార్థులకు స్ఫూర్తి నింపుతున్నారు.

రూ.1.20కోట్లతో సిమెంటు రోడ్డు పనులు

మురుగుకాలువలు లేకుండానే !- మెయిన్ బజారులో తొలగనున్న అసౌకర్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని మెయిన్ బజార్ ప్రాంతంలో రూ.1.20కోట్లు స్టేట్ హైవే (ఎస్హెచ్) నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. పనులకు సంబంధించిన కాంట్రాక్టు టెండరును శ్రీ సాయి కన్స్ట్రక్షన్ సంస్థ దక్కిం చుకుంది. మెయిన్ బజారులోని స్టేట్బ్యాంకు (ఎస్బిఐ) వద్ద నుండి దాదాపు రైల్వే గేటు వరకు 7మీటర్ల వెడల్పుతో సుమారు 400 మీటర్ల పొడవు మేర రోడ్డును నిర్మించ నున్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఒక అడుగు (12ఇంచులు) ఎత్తు మేర రోడ్డు వస్తుంది.ప్రస్తుతం ఉన్న తారురోడ్డుకు గీతలు గీచి దానిపైనే సిమెంటు రోడ్డు నిర్మించ నున్నారు. ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా ఎత్తు పల్లాలను చదును చేయడంతో పాటు కంకర పనులు జరుగుతు న్నాయి. అవసరమైన కంకర, ఇసుక, సిమెంటు వంటి వాటిని సదరు కాంట్రాక్టు సంస్థ సిద్ధం చేసుకుంటోంది. నిబంధనల మేరకు నెల రోజుల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉ ంది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలోని రోడ్డు తేలికపాటి వర్షాలకే జలమయంగా మారి ప్రజలకు అసౌకర్యంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కావడం ద్వారా అసౌకర్యం తొలగనుంది. మురుగుకాలువలు లేకుండానే ఈ రోడ్డును నిర్మిస్తుండడం గమనార్హం. వర్షాకాలం వర్షపునీరు ప్రవహిం చేందుకు వీలు లేక నివాస గృహాలలోకి చేరే ప్రమాదం నెలకొంటోంది. అధికారులు భవిష్యత్ ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా ఆలోచించకపోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.